క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన



మాట్లాడుతున్న సన్యాసినాయుడు

గుర్ల: క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ డాక్టర్ ప్రీతి, వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. మండలంలోని పాలవలసలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ ఏ వయస్సు వారికైనా రావచ్చని అన్నారు. వ్యాధిని త్వరగా గుర్తించి సకాలంలో తగిన చికిత్స తీసుకున్నట్లయితే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని చెప్పారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది డాక్టర్ ప్రీతి, ప్రసాదరావు, గౌరి తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి



రైతులకు అవగాహనకల్పిస్తున్న ఏడీఏ మహరాజన్

గజపతినగరం రూరల్: అపరాల పంటలను ఆశిస్తున్న తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో తెగుళ్లను గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఏడీఏ మహరాజన్ రైతులకు సూచించారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో అపరాల పంటలను శనివారం పరిశీలించి రైతులకు పలుసూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 14 వేల ఎకరాల్లో అపరాల పంటలు సాగులో ఉన్నట్లు తెలిపారు. పంటను మారుకా మచ్చల పురుగుతో పాటు బూడిద తెగులు ఎక్కువగా ఆశించినట్లు గుర్తించామని చెప్పారు. వీటి నివారణకు ప్రొపినోకొనజోల్ 1 మిల్లీ లీటరు, 130: 45 పోషక ఎరువును 5 గ్రాములు లీటర్ నీటిలో కలిపి 200 లీటర్లు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాల పరిశీలన



భోజనాలను పరిశీలిస్తున్న సీఆర్పీ రెడ్డి

గజపతినగరం: స్థానిక బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను సీఆర్పీ రెడ్డి శనివారం పరిశీలించారు. పథకం నిర్వాహకులు మెనూ ప్రకారం రోజూ నాణ్యమైన భోజనం అందిస్తున్నా రా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.


చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న సీఐ సంజీవరావు

మెరకముడిదాం: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చీపురుపల్లి సీఐ జి.సంజీవరావు అన్నారు. సోమలింగాపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతం కృషి చేయాలని, సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. తోటి విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించినా, ర్యాగింగ్‌కు పాల్పడినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అనంతరం ఆయన మెరకముడిదాం, సోమలింగాపురం జంక్షన్‌ల వద్ద బుధరాయవలస ఎస్ఐ నవీన్‌పడాల్, పోలీసులతో కలిసి వాహన తనిఖీలు చేశారు.

11న రామ్మూర్తి విగ్రహావిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దళిత నేతలు

వేపాడ: బహుజన కళా యోధుడు గొల్ల రామ్మూర్తి వర్ధంతి సందర్భంగా ఈ నెల 11న ఆయన విగ్రహాన్ని లక్కవరపుకోట మండలం పోతంపేట గ్రామంలో ఆవిష్కరించనున్న బహుజన కళా మండలి రాష్ట్ర కార్యదర్శి ఆతవ ఉదయ్ భాస్కర్ తెలిపారు. ఆతవ గ్రామంలో సంబంధిత కరపత్రాలను శనివారం ఆయన ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఉద్యమకారులు, కళాకారులు హాజరు కావాలని కోరారు. దళిత నాయకులు కర్రి దేముడు, ఆతవ నాగరాజు, దప్పు రాజు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక గృహప్రవేశాలకు సిద్ధంకండి

- జగనన్న లేఅవుట్లలో హౌసింగ్ డే
- ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన అధికారులు
- నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచన



గంట్యాడ: లక్కిడాంలో లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వేపాడ: జగనన్న లే అవుట్లతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న వారు త్వరగా పనులు పూర్తి చేసి ఫిబ్రవరిలో సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ కోరారు. హౌసింగ్‌డేలో భాగంగా దబ్బిరాజుపేట, జగ్గయ్యపేట గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలను అధికారులు శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి రాయితీపై సిమెంట్, ఉచితంగా ఇసుక అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణ దశ ఆధారంగా బిల్లులను చెల్లిస్తున్నామని చెప్పారు. లబ్ధిదారులకు అవసరమైతే ఐకేపీ ద్వారా రుణం మంజూరు చేస్తామని తెలిపారు. రెండు గ్రామాల్లోని జగనన్న లేఅవుట్‌లతో పాటు సొంత స్థలాల్లో 90 ఇళ్లు మంజూరు చేయగా 35 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, 23 శ్లాబ్ దశలో ఉన్నాయని, 27 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, అయిదుగురు లబ్ధిదారులు ఇంకా పనులు మొదలు పెట్టలేదని చెప్పారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ డీఈ శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, ఉపాధి, ఐకేపీ, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖాధికారులు సన్యాసినాయుడు, శ్రీనివాసరావు,ఆలీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



బొండపల్లి: ముద్దూరులో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి దుర్గాప్రసాద్

సకాలంలో బిల్లుల చెల్లింపు

గంట్యాడ: ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నామని, నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి మురళీ కృష్ణ అన్నారు. మండలంలోని లక్కిడాం గ్రామంలో శనివారం హౌసింగ్‌డే నిర్వహించారు. నిర్మాణాల ను పరిశీలించిన అనంతరం లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా సహకారం అందిస్తామని, ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వారు త్వరగా పనులను మొదలపెట్టాలని సూచించారు. హౌసింగ్ ఏఈ మోహన్‌రావు, వెలుగు ఏపీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభించకుంటే పట్టాల రద్దు

బొండపల్లి: హౌసింగ్‌డేను పురస్కరించుకుని మండలంలోని ముద్దూరు జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను మండల ప్రత్యేక అధికారి బి.ఎల్.దుర్గాప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ల పట్టాలు పొందిన లబ్దిదారులంతా తప్పనిసరిగా నిర్మాణాలు ప్రారంభించాలని, లేకుంటే పట్టాలు రద్దు చేస్తామని అన్నారు. జగనన్న లేఅవుట్లలో తాగునీరు, విద్యుత్, రోడ్లు తదితర సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. బొండపల్లిలోని రాధాకృష్ణ మోడరన్ రైసు మిల్లును సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధ్యానం సేకరించాలని మిల్లు యాజ మాన్యానికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, ఎంపీడీఓ ఏ.వేదవతి, సర్పంచ్ మునకాల పైడిపునాయుడు, ఎంపీటీసీ సుంకరి కృష్ణవేణి, హౌసింగ్ ఏఈఈ రమణరాజు తదితరులు పాల్గొన్నారు.



వేపాడ: జగ్గయ్యపేటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

వైఎస్సార్‌సీపీలో 35 కుటుంబాల చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో మండల నాయకులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కొండదాడి పంచాయతీ పరిధి చినవెంకటాపురం, పెదవెంకటాపురం గ్రామాల్లో టీడీపీకి చెందిన బాగు రాంబాబు, నక్కిల్ల దాలయ్య, పాసి రామస్వామి, పాసి సత్యం, కోరాడ శ్రీరామ్, గునుపూరు మల్లయ్య, సీర ఎల్ల య్య, సీర చిన్నప్పయ్య,గంగులు,రేగాన చినలచ్చుం,పెదలచ్చుం, గొలగాన బంగారాము,లండ పాపయ్య,గునుపూరు అప్పోడు, గునుపూరు ఎర్రయ్య తదితర 35 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. ఆయా గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వ ర్యంలో గరివిడిలోని వైఎస్సార్‌సీపీకార్యాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో వీరికి మండల వైఎస్సార్‌సీపీ నాయ కులు ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొణిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ గుడివాడ శ్రీరాములనాయు డు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై టీడీపీ నుంచి పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని చెప్పారు.ఆయా గ్రామాల నాయకులు మంత్రి నారాయణరావు, బార్నాల మహేష్, మోహనరావు, మండాది వాసు, సన్యాసిరాజు, పలు పంచాయతీల సర్పంచులు,ఎంపీటీసీలు గుడివాడ తమ్మినాయుడు, యల్లంటి పోలీస్‌నాయుడు,అలమండ అప్పలనాయుడు,గేదెల ఆదినారాయణ,గవిడి శ్రీధర్, రమణ పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎస్ఐ సన్యాసినాయుడు

చీపురుపల్లి: ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వాహన చోదకులపై చర్యలు తప్పవని ఎస్ఐ ఏ.సన్యాసినాయుడు హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆటో డ్రైవర్లతో శనివారం ఆయన సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేరాల నియంత్రణలో, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు విధులకు ఆటో డ్రైవర్లు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ తదితర రికార్డులు కలిగి ఉండాలన్నారు. పాఠశాలలకు విద్యార్థులను తీసుకెళ్లే ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించరాదని సూచించారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోల్లో తమ బ్యాగులు, ఇతర వస్తువులు మరచిపోతే పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించాలని కోరారు. పరిమిత వేగంతో ఆటోలను నడపాలని సూచించారు.

సత్తాచాటిన అవంతి కళాశాల విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ జాషువా జయప్రసాద్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి అవంతి సెయింట్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పలువురు జిల్లాస్థాయి అంతర్ పాలిటెక్నిక్ కళాశాల క్రీడల పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్ శనివారం తెలిపారు. ఈనెల 5,6,7 తేదీల్లో విజయ నగరంలోని ఎంఆర్ఏజీఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఐపీఎస్‌జీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఎం.భార్గవ్ ఆధ్వర్యంలోని కళాశాల జట్టు కబడ్డీలో ప్రథమ, బ్యాడ్మింటన్ బాలికల విభాగం సింగిల్స్‌లో నవ్య, టేబుల్ టెన్నిస్ బాలుర విభాగం సింగిల్స్‌లో తేజవర్ధన్, టేబుల్ టెన్నిస్ బాలికల విభాగం డబుల్స్‌లో స్రవంతి,రమ్య ప్రథమ స్థానంలో నిలిచారు. టేబుల్ టెన్నిస్ బాలుర విభాగం డబుల్స్‌లో శివశంకర్, ప్రసాద్ ద్వితీయస్థానంలో నిలిచారు. 200 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందెం బాలికల విభాగంలో కంది స్వప్న, షాట్‌పుట్‌లో అలేఖ్య, డిస్కస్‌త్రోలో రమ్య, 200 మీటర్ల పరుగు పందెం బాలుర విభాగంలో ఐ.గంగరాజు, 100 మీటర్లలో ఎస్.హరికృష్ణ తృతీయ స్థానంలో నిలిచారు. కబడ్డీలో బెస్ట్ డిఫెండర్‌గా ఎం.గణేష్‌దొర నిలిచారు. వీరంతా ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో విజయవాడలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, కళాశాల ఏఓ జి.అనిల్‌కుమార్, పీడీలు వి.వెంకటకుమార్, ఎం.ఈశ్వరరావు అభినందించారు.

రేపు మెగాజాబ్‌మేళా

శృంగవరపుకోట: స్థానిక పుణ్యగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2019, 2020, 2021 సంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో కళాశాలలోని సెమినార్ హాల్‌కు హాజరు కావాలని, వివరాలకు 90002 34642 నంబర్‌ను ఫోన్‌లో సంప్రదించాలని సూచించారు.

10న సోషల్ ఆడిట్‌పై ప్రజావేదిక

మెరకముడిదాం: ఉపాధి హామీ పనులకు సంబంధించిన ఆడిట్ నివేదికపై స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 10వ తేదీన ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఆ పథకం ఏపీఓ ఎస్.పెదఅప్పలనాయుడు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలో 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో ఉపాధి నిధులతో చేపట్టిన పనులపై క్షేత్రస్థాయిలో సోషల్ ఆడిట్ ఇటీవల పూర్తయిందని పేర్కొన్నారు. ప్రజావేదికకు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి



స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

చీపురుపల్లి: యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంపత్ కుమార్ అన్నారు. జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా పట్టణంలో ఏబీవీపీ నేతృత్వంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ కాంప్లెక్సు ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానంద అని చెప్పారు. యువత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు అర్హత



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి

దత్తిరాజేరు: మండలంలోని షికారుగంజి మోడల్ స్కూల్/జూనియర్ కళాశాల నుంచి నలుగురు విద్యార్థులు అండర్-19 రాష్ట్ర స్థాయి క్రికె ట్ పోటీలకు అర్హత సాధించారని ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి, పీడీ నారాయణరావు శనివారం తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో విద్యార్థులు వి.పవన్, ఎస్.సాయి, టి.సిమ్‌మాన్, ఈ.శివ ఉత్తమ ప్రతిభ కనబరిచి అర్హత సాధించారని ప్రిన్సిపాల్ చెప్పారు. వీరు ఈనెల 9 నుంచి 11వ తేదీ వరకు మచిలీపట్నంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు అవార్డులు



ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేట మోడల్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు శనివారం తెలిపారు. విద్యార్థులు బొత్స సింహాచలం, కొత్తూరు స్నేహిత, యర్రంశెట్టి మానస తయారు చేసిన ప్రాజెక్టులు జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికయ్యాయి. విద్యార్థి బొత్స సింహాచలం తయారు చేసిన పేషెంట్ మోనటరింగ్ సిస్టమ్ యూజింగ్ ఐఓటీ టెక్నాలజీ ప్రాజెక్టుకు, కొత్తూరు స్నేహిత తయారుచేసిన డ్యూయల్ పర్పస్ టిష్యూ పేపర్ ఫ్రమ్ అలోవీరా ప్లాంట్ ప్రాజెక్టుకు, వై.మానస తయారు చేసిన ఎమర్జెన్సీ రెస్క్యూ సిస్టమ్ ప్రాజెక్టులకు అవార్డులు వచ్చాయి. విద్యార్థులను, వారి ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ అభినందించారు.

కారును ఢీకొట్టిన వ్యాన్

- భార్యభర్తలకు తీవ్రగాయాలు



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన కారు

కొత్తవలస రూరల్: మండలంలోని విశాఖ-అరకు ప్రధాన రహదారిలో నిమ్మలపాలెం కటింగ్‌ల వద్ద శనివారం తెల్లవారు జామున కారును కోళ్ల లోడ్‌తో వెళుతున్న బొలెరో వ్యాన్ ఢీకొట్టిన ఘటనలో రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎస్.కోట పుణ్యగిరి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు, ఆయన భార్య సత్యలక్ష్మి తీవ్రంగా గాయపడ్డారు. వెంకటేశ్వరరావు కుమారుడు నరేంద్ర తెలిపిన వివరాలు...వెంకటేశ్వరరావు విశాఖపట్నం రైల్వేస్టేషన్ నుంచి ఎస్. కోట లోని తన ఇంటికి కారులో భార్యతో కలిసి వస్తుండగా.. కొత్తవలస వైపు నుంచి ఎదురుగా అతివేగంగా వస్తున్న బొలెరో వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశ్వరరావుకు కుడికాలితో పాటు ముక్కు లోని ఎముక విరిగిపోయింది. అతని భార్యకు కుడి కాలు రెండుచోట్ల విరగడంతో పాటు శరీర అంతర్భాగాల్లో గుండె, ఊపిరితిత్తులకు గాయాలయ్యా యి. ప్రస్తుతం వీరు విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందతున్నారు. కొత్తవలస పోలీసులు కేసు నమోదు చేశారు.

పాఠశాలల్లో సమస్యలు ఉంటే తెలియజేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓ విమలమ

గజపతినగరం: పాఠశాలల్లో ఏమైనా సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంఈఓ విమలమ్మ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో హెచ్‌ఎంలతో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల ప్రగతి నివేదికలను ఉపాధ్యాయులు సమర్పించాలని సూచించారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు, తరగతి గదులు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని, ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు.

గ్రామసభలు



వావిలపాడు గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజేశ్వరి

వేపాడ: మండలంలోని కుమ్మపల్లి, నీలకంఠరాజపురం, బానాది, బల్లంకి, ఓబలయ్యపాలెం, పి.కె.ఆర్.పురం గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన శనివారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో సమస్యలు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధిపనులపై ప్రణాళికలు తయారు చేశారు. సర్పంచ్‌లు చేసిన తీర్మానాలను పాలకవర్గం ఆమోదించింది. ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, వార్డుమెంబర్లు పాల్గొన్నారు.

సమన్వయంతోనే 'సఖి' విజయవంతం



చీపురుపల్లిరూరల్: గరివిడిలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ అశోక్‌కుమార్



మెరకముడిదాం: బాలికలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి అజిత్‌బాబు



గుర్ల: మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ఉమాశంకర్



గంట్యాడ: మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



గజపతినగరం: మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి రమేష్



వేపాడ: అవగాహన కల్పిస్తున్న ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆడపిల్లల ఆరోగ్య, విద్యా వికాసం, వారి సమ్మిళిత అభివృద్ధే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ రూపొందించిన 'సఖి' ప్రోగ్రాం విజయవంతానికి ఐసీడీఎ స్, అంగన్‌వాడీ సిబ్బంది, విద్య, వైద్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జెడ్పీ సీఈఓ ఎం. అశోక్‌కుమార్ సూచించారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో సఖి కార్యక్రమంపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 ఏళ్ల నుంచి 21 ఏళ్ల లోపు ఆడ పిల్లలను విద్య, ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడంతో పాటు వారు స్వశక్తితో ఎదిగేలా చేయడమే సఖి ఉద్దేశ్యమని అన్నారు. గ్రామాల్లోని 9 నుంచి 21 ఏళ్లలోపు ఆడపిల్లలతో ఇది వరకే గ్రూపులు ఏర్పాటు చేశామని, వారికి ఆ గ్రూపులో సభ్యులుగా ఉన్న మహిళా పోలీసులు, అంగన్‌వాడీ, ఆరోగ్య కార్యకర్తలు సమావేశాలు నిర్వహించి పౌష్టికాహారం, ఆరోగ్యం, చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. లైంగిక వేధింపులు, లింగవివక్ష, గృహహింస, బాల్య వివాహాల నుంచి తనని తాను సంరక్షించుకునే విధానాలను, మంచి, చెడులను ఆడపిల్లలకు వివరించాలని చెప్పారు. ఎంపీడీఓ జి.భాస్కరరావు, జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, కొండపాలెం సర్పంచ్ పి.ప్రమీల, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి వై.వి.రమణ, తహసీల్దార్ టి.గోవింద్, ఐసీడీఎస్ పీఓ రాజరాజేశ్వరి, మండల అధికారులు పాల్గొన్నారు.

సఖీతో ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసం

గజపతినగరం: ఆడపిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు జిల్లా కలెక్టర్ రూపొందించిన 'సఖీ' ప్రోగ్రాం ఎంతో దోహద పడుతుందని, 9 నుంచి 21ఏళ్ల లోపు ఆడపిల్లలంతా సఖి గ్రూపుల్లో చేరాలని మండల ప్రత్యేక అధికారి పి.రమేష్ అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో 'సఖి' గ్రూపుల నిర్వహణపై ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 72 సఖి గ్రూపులు ఉన్నాయని చెప్పారు. వాటిలో సభ్యులుగా ఉన్న మహిళా పోలీస్‌లు, అంగన్‌వాడీ, ఆరోగ్యకార్యకర్తలు ప్రతీ నెలా మొదటి శనివారం గ్రూపు సమావేశాలు నిర్వహించి ఆడ పిల్లల విద్య, ఆరోగ్య, తదితర సమస్యలపై చర్చించడంతో పాటు పరిష్కార మార్గాలు చూపించాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ పప్పు సుదర్శనం, జెడ్పీటీసీ గార తవుడు, తహసీల్దార్ ఎం.అరుణకుమారి, ఐసీడీఎస్ పీఓ పి.నాగమణి, ఎంఈఓ విమలమ్మ, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి

గంట్యాడ: బాల్య వివాహాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ పీరుబండి హైమావతి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'సఖి' గ్రూపులపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ కిశోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య తనిఖీలు చేయించాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ, ఎంపీడీఓ భానోజీరావు, ఎంఈఓ విజయలక్ష్మి, సీడీపీఓ ఉమాభారతి, ఎస్ఐ కిరణ్‌కుమార్‌నాయుడు పాల్గొన్నారు.

చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గుర్ల: బాలికల చదువు, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మండల ప్రత్యేక అధికారి ఉమాశంకర్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో 'సఖి' గ్రూపులపై మండల అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. మండలంలోని 130 గ్రూపులు ఉన్నాయని, ఆ గ్రూపుల్లోని ఆడ పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ బాధ్యత సచివాలయ మహిళా పోలీసు, ఐసీడీఎస్ సిబ్బందిపై ఉందన్నారు. ఎంపీడీఓ కల్యాణి, ఎంఈఓ ఎస్.భానుప్రకాష్, ఏపీఎం నారాయణరావు పాల్గొన్నారు.

దిశ యాప్ డౌన్‌లోడ్ చేయించాలి

వేపాడ: స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతీ బాలికతో దిశయాప్ డౌన్‌లోడ్ చేయించాలని మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ అధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ పీఓ ఉమాదేవి ఆధ్వర్యంలో సఖి గ్రూపులపై శనివారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ బాలికల విద్య ఆరోగ్య సంరక్షణే సఖి కార్యక్రమం ఉద్దేశమన్నారు. బాలికలకు ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కేంద్రాలకు సమాచారం అందిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని చెప్పారు. వైద్యాధికారులు ధరణి, రమాదేవి, ఈఓపీఆర్డీ సూర్యనారాయణ, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కామేశ్వరి పాల్గొన్నారు.

రక్తహీనతకు చెక్

మెరకముడిదాం: కిశోర బాలికల్లో రక్తహీనత సమస్య నివారణకు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది కృషి చేయాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అజిత్‌బాబు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు ఐసీడీఎస్, ఆరోగ్యశాఖ, వెలుగు శాఖల సిబ్బందితో సఖి గ్రూపుల నిర్వహణపై సమీక్షించారు. ఎంపీడీఓ పి.రామకృష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బూటు శ్రీదేవి, పలుశాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.